వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 55
సోమవారం | 21 ఆగస్టు 2023 | పేజీలు : 09 | వెల రూ. 5



8లో

# ఘనంగా నాగుల పంచమి

భక్తులతో పోటెత్తిన ఆలయాలు

ఉత్కంఠకు తెరపడింది. ఎప్పుడెప్పుడాని ఎదురు చూసిన బీఆర్ ఎస్ జాబితా విడుదలైంది. అనుకున్నట్లుగానే శ్రావణమాసం మొదటి సోమవారం, నాగుల పంచమి శుభ ముహూర్తాన బీఆర్ ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 115మంది సభ్యులతో కూడిన జాబితాను తెలంగాణ భవన్ లో అధికారికంగా ప్రకటించారు. దాదాపుగా సిట్టింగ్ లందరికీ టికెట్లు కన్ఫామ్ చేశారు. హ్యాట్రిక్ దిశగా అడుగులు వేస్తున్నారు. అయితే సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గంతోపాటు కామారెడ్డి నుంచి కూడా పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. గతంలో లోక్ సభకు రెండు స్థానాల్లో పోటీ చేసిన కేసీఆర్..అసెంబ్లీకిమాత్రం రెండు స్థానాల్లో పోటీ చేయడం ఇదే తొలిసారి. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల పేర్లు ప్రకటించడంతో సంబురాలు అంబరాన్నంటాయి. బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకున్నారు. అస్త్ర, శస్త్రాలతో కదనరంగంలోకి దూకేందుకు సిద్ధపడుతున్నారు. - వరంగల్ వాయిస్ ప్రతినిధి

# హ్యాట్రిక్ సాధిస్తాం..






వివరాలు 2లో..

## బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్

- కదన రంగంలోకి బీఆర్ఎస్
- గులాబీ అభ్యర్థుల తొలి జాబితా విడుదల
- శ్రావణ సోమవారం పంచమి తిథి శుభ ముహూర్తంలో అభ్యర్థుల వెల్లడి
- జనగామ మినహా అన్ని స్థానాలకు అభ్యర్థుల ప్రకటన
- స్టేషన్ ఘన్ పూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యకు మొండిచేయి..



8లో

## రూ.58.76కోట్ల ఆదాయం

లాటరీ ద్వారం మద్యం షాపుల ఎంపిక

పరకాలలో బీజేపీ జెండా

## ఎగురవేద్దాం..

డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి



8లో..





2లో

## ఓటమి ఎరుగని వీరులు

ఎనిమిదోసారి బరిలో ఎర్రబెల్లి, రెడ్యా




# హ్యాట్రిక్ సాధిస్తాం..

- బీఆర్ ఎస్ అధినేత, సీఎం కేసీఆర్
- కదన రంగంలోకి బీఆర్ఎస్
- గులాబీ అభ్యర్థుల తొలి జాబితా విడుదల
- శ్రావణ సోమవారం పంచమి తిథి శుభ ముహూర్తంలో అభ్యర్థుల వెల్లడి
- ఉమ్మడి వరంగల్ లో జనగామ మినహా అన్నిస్థానాలకు అభ్యర్థుల ప్రకటన
- స్టేషన్ ఘన్ పూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యకు మొండిచేయి..











**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శాసన సభ ఎన్నకల శంఖారావం పూరించింది. రాష్ట్రంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థుల మొదటి జాబితాను భారాస అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం ప్రకటించారు. శ్రావణమాసం మొదటి సోమవారం, పంచమి తిథి కావడం, పైగా శుభ ముహూర్తం కూడా ఉండటంతో 115 మంది అభ్యర్థులతో జాబితాను విడుదల చేశారు. పెద్దగా మార్పులేమీ లేకుండానే తొలి జాబితా విడుదల కావడంతో సిట్టింగులు ఊపిరి పీల్చుకున్నారు. గత కొంత కాలంగా 30నుంచి 40 మంది సిట్టింగులకు టికెట్లు దక్కవంటూ ప్రచారం సాగిన నేపథ్యంలో కేసీఆర్ విడుదల చేసిన జాబితాతో ఊహాగానాలు పటాపంచలయ్యాయి. వేములవాడ, ఖానాపూర్, ఆసిఫాబాద్, ఉప్పల్, కోరుట్ల, స్టేషన్ ఘనపూర్, వైరా సిట్టింగులకు మాత్రం మొండిచేయి అభించింది. కాగా సీఎం కేసీఆర్ రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్నట్టు ప్రకటించుకున్నారు. గజ్వేల్‌తోపాటు కామారెడ్డి బరిలోకి దిగుతున్నట్లు వెల్లండించారు. నాలుగు ప్రాంతాల్లో కొత్తవారితో పోటీకి దిగుతున్నామన్నారు. కాగా నర్సాపూర్, జనగామ, నాంపల్లి, గోషామాల్, కొంపల్లి అభ్యర్థుల ప్రకటన పెండింగ్‌లో ఉంది.

## ఉత్కంఠకు తెర..

బీఆర్ఎస్ జాబితా నేపథ్యంలో ఉదయం నుంచి ఒక ఉత్కంఠ వాతావరణం నెలకొంది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో బీఆర్ ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ భవన్ లో అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించడంతో ఉత్కంఠకు తెరపడింది. అయితే, ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి టిక్కెట్ దక్కింది. సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యకు అధినేత కేసీఆర్ మొండి చేయి చూపడంతో తన అనుచరులు తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు.

## పెద్దగా మార్పేమీ లేదు..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మారుస్తారని ప్రచారం జరిగినప్పటికీ అధినేత కేసీఆర్ పెద్దగా మార్పులేమి చేయకుండానే అభ్యర్థులను ప్రకటించారు. వరంగల్ తూర్పు నియోజకర్గంలో ప్రస్తుతం నన్నపునేని నరేందర్ ఎమ్మెల్యేగా కొనసాగుతుండగా.. ఆయనను మార్చే అవకాశం ఉందని ఊహాగానాలు వచ్చాయి. దీంతో నరేందర్ తోపాటు ఆయన అనుచరవర్గం కొంత ఆందోళనకు గురైంది. కానీ, గులాబీ బాస్ సిట్టింగ్ ఎమ్మెల్యేకే టిక్కెట్ కేటాయించడంతో ఆనందోత్సవాల్లో మునిగిపోయారు. భూపాలపల్లిలో సిట్టింగ్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డికి టిక్కెట్ ఇవ్వొద్దని ఎమ్మెల్సీగా కొనసాగుతున్న మధుసూదనాచారికి కేటాయించాలని ఆయన అనుచరులు వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహించారు. చివరకు మధుసూదనాచారిని ఒప్పించి వెంకటరమణరెడ్డికే టికెట్ కేటాయించడంతో అక్కడ ఆయన అనుచరులు సంబురాలు చేసుకున్నారు. స్టేషన్ ఘన్ పూర్ విషయానికొస్తే అక్కడ ఊహించిందే జరిగింది. అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్య పనితీరుపై అసంతృప్తిగా ఉన్న గులాబీ బాస్ ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పేరు ప్రకటించారు. జనగామ ఎమ్మెల్యే స్థానానికి ఇంకా ఎవరినీ ప్రకటించలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డిపై భూకబ్జా ఆరోపణలు వెల్లువెత్తడంతో ఆయనను మారుస్తారని ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ స్థానాన్నిసీఎం కేసీఆర్ నమ్మినబంటు, తన ప్రధాన అనుచరుడైన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆశిస్తున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ మిత్రుడు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి జనగామ టికెట్ దక్కేలా కేటీఆర్ పట్టు పడుతున్నట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో జనగామపై ప్రకటన వాయిదా పడినట్లు తెలుస్తోంది. మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ను మారుస్తారనే ప్రచారం జరిగింది. ఈ నియోజకవర్గం నుంచి మంత్రి సత్యవతి పోటీ చేసేందుకు సుముఖత వ్యక్తం చేసింది. ఎంపీ కవిత సైతం ఈ స్థానం నుంచి పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ అధినేత కేసీఆర్ మళ్లీ సిట్టింగ్ ఎమ్మెల్యేకే టిక్కెట్ కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మొత్తంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో రెండింటికి మినహా మిగిలిన 11 స్థానాల్లో టిక్కెట్లు ప్రకటించడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది.

## బరిలో నిలిచేది వీరే..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉండగా ఒక జనగామ నియోజకవర్గాన్ని మినహాయించి మిగిలిన 11 స్థానాల్లో అభ్యర్లులను ప్రకటించారు. వరంగల్ ఈస్ట్ నన్నపునేని నరేందర్, వరంగల్ పశ్చిమ దాస్యం వినయ్ భాస్కర్, స్టేషన్ ఘనపూర్ కడియం శ్రీహరి, పాలకుర్తి ఎర్రబెల్లి దయాకర్ రావు, డోర్నకల్ రెడ్య నాయక్, మహబూబాబాద్ శంకర్ నాయక్, నర్సంపేట పెద్ది సుదర్శన్ రెడ్డి, పరకాల చల్లా ధర్మారెడ్డి, వర్ధన్నపేట ఆరూరి రమేష్, భూపాల్ పల్లి గండ్ర వెంకటరమణారెడ్డి, ములుగు బడే నాగమణికి కేటాయించారు. అయితే నాగమణి ఇన్ చార్జి జడ్పీ చైరన్ గా కొనసాగుతున్నారు.

## మిన్నంటిన సంబురాలు..

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బరిలో నిలిచే అభ్యర్థుల పేర్లు ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో సంబురాలు మిన్నంటాయి. నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. జై కేసీఆర్, జై కేటీఆర్, జై బీఆర్ఎస్, జై తెలంగాణ నినాదాలతో ఆయా నియోజకవర్గ కేంద్రాలు మార్మోగాయి. కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి రంగులు చల్లుకున్నారు. పార్టీ జెండాలతో ర్యాలీలు నిర్వహించారు. కేసీఆర్, కేటీఆర్ చిత్ర పటాలకు క్షీరాభిషేకాలు చేశారు. టపాసుల శబ్ధాలతో ఆయా ప్రాంతాలు దద్దరిల్లాయి.

## అక్టోబర్‌లో 16న వరంగల్‌లో భారీ ర్యాలీ.. అదే రోజు మేనిఫెస్టో : కేసీఆర్

త్వరలో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 115 మంది అభ్యర్థులతో కూడిని బీఆర్ఎస్ తొలి జాబితాను ఆ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ప్రకటించారు. అన్ని పార్టీల కంటే ముందే అభ్యర్థులను ప్రకటించిన ఆయన పనితీరు సరిగా లేని ఏడుగురు సిట్టింగ్‌లకు సీట్లు నిరాకరించారు. అలాగే అక్టోబర్ 16న వరంగల్ లో భారీ ర్యాలీ నిర్వహిస్తామని ప్రకటించారు. అదే రోజు ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటిస్తామని వెల్లడించారు. నియోజకవర్గాల్లో సమస్యలు పరిష్కరించేందుకు ముగ్గురు సభ్యుల కమిటీని నియమిస్తామని సీఎం తెలిపారు. పరిస్థితులను బట్టి అభ్యర్థులును మారుస్తామని.. ఈ విధంగానే ఏడు చోట్ల మార్పులు జరిగాయని కేసీఆర్ వెల్లడించారు. నాలుగు స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించాల్సి వుందని సీఎం పేర్కొన్నారు. 95 నుంచి 105 సీట్లు గెలుస్తామని.. నేతల విజ్ఞప్తితోనే కామారెడ్డిలో పోటీ చేస్తున్నట్లుగా ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎవరు క్రమశిక్షణ ఉల్లంఘించినా చర్యలు తప్పవని కేసీఆర్ హెచ్చరించారు.






# ఓటమి ఎరుగని వీరులు

## ఎనిమిదోసారి బరిలో ఎర్రబెల్లి, రెడ్యా

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎర్రబెల్లి దయాకర్ రావు, రెడ్యా నాయక్ ఓటమి ఎరుగని వీరులుగా చరిత్ర సృష్టించారు. ఇప్పటికే ఏడు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి అసెంబ్లీలో అడుగు పెట్టిన వీరు త్వరలో జరుగనున్న ఎన్నికల్లో ఎనిమిదోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ సోమవారం నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల పేర్లు ప్రకటించారు. మరోసారి పాలకుర్తి నియోజకవర్గంనుంచి ఎర్రబెల్లి దయాకర్ రావు, డోర్నకల్ నియోజకవర్గంనుంచి రెడ్యా నాయక్ పేర్లు ఖరారు కావడంతో వారు పోటీసి సై అంటున్నారు. ఈ నేపథ్యంలో పలువురు బీఆర్ ఎస్ శ్రేణులు హైదరాబాద్ లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు ఆధ్వర్యంలో చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లిలో డోర్నకల్ ఎమ్మెల్యే డీయస్ రెడ్యా నాయక్ ను మర్యాద పూర్వకంగా కలిసి స్వీట్లు తినిపించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సింధూర కుమారి, ఎంపీపీ అరుణ రాంబాబు, జడ్పీటీసీ శారద రవీందర్, మరిపెడ మండలం బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణ రెడ్డి, మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, ప్రజా ప్రతినిధులు కుల సంఘాల నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కారం చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా బయ్యారం మండలంలోని మిర్యాలపెంట బోటితండాకు చెందిన బానోత్ రాందాస్ తన కుమారుడికి 5వ తరగతి గురుకుల సొసైటీ నందు బ్యాక్ లాగ్ సీటు ఇప్పించాలని కోరారు. దోర్నకల్ మండలం మండలం గొల్ల చర్ల గ్రామ శివారు సర్వేనెంబర్ 352/బి కబ్రాస్తాన్ కు చెందిన ఒక ఎకరం భూమిని గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించుకుంటున్నారని విచారించి తగు న్యాయం చేయాలని కోరారు. పట్టణానికి చెందిన సర్వేనెంబర్ 253లో గల 6.29 గుంటల భూమి తమ తాత ముత్తాతల, తల్లితండ్రులకు ఇనాం క్రింద ఇచ్చిన భూమి అని మేమె ఖాస్తు చేసున్నందున వారసులుగా తమ పేరుపై పట్టా చేసి ఇవ్వగలరని కోరారు. కేసముద్రం మండలం అర్పణపల్లి నుంచి రాజంపల్లి గల మెటల్ రోడ్డుపై గల భూమిని ఆక్రమించి బిల్డింగ్ లు నిర్మించుకున్నారని, ప్రభుత్వ భూమిని కాపాడి పర్మిషన్ లేకుండా బిల్డింగ్ లు కట్టిన వారిపై చర్యలు



తీసుకోవాలని మహబూబాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జి.శ్రావణ్ కోరారు. కేసముద్రం మండలం గాంధీ నగర్ కు చెందిన బానోత్ మోహన్ తన భూమిని సర్వే చేసి పోడు హక్కు పత్రం ఇప్పించగలరని కోరారు. అధికారులు, మండలాలలో తహసీల్దార్ లు రూల్ ప్రకారం పరిష్కారం చేసే దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నేడు నిర్వహించిన గ్రీవెన్స్ లో(88) దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ లో జడ్పీ సీఈఓ రమాదేవి, డీఆర్డీఏ పీడీ సన్యాసయ్య, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి శంఖారావం పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్ లో సెప్టెంబర్ 3న హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన పద్మశాలి శంఖారావం బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా చాలా వెనకబడి ఉన్నారని పద్మశాలీలకు అన్ని రంగాలలో జనాభా దామాషా ప్రకారం ప్రాధాన్యత కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వానికి రాజకీయ పార్టీలకు ఒక హెచ్చరిక కోసం ఈ భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభను పద్మశాలీలందరూ స్వచ్ఛందంగా వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వద్దాల నరేందర్, రాష్ట్ర కార్యదర్శి తవుటం రవీందర్, మండల అధ్యక్షుడు బొప్ప శివ శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కేదారి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి పోరండ్ల రమేష్, బైరి దశరథం, మార్గం భిక్షపతి, తుమ్మ శోభన్ బాబు, మిట్టపల్లి ప్రభాకర్, వెల్డి కుమార్, పులికంటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హోమియోపతి ఫిజీషియన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ బాధ్యతల స్వీకరణ




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి ఫిజీషియన్స్ (ఐఐహెచ్ పీ) ఉపాధ్యక్షుడిగా హనుమకొండకు చెందిన డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ బాధ్యతలు చేపట్టారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ ఉప్పల్ రాష్ట్ర కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ మేరకు ఐఐహెచ్ పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎంఎన్.రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా బాధ్యతల ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. అలాగే ఈసీ మెంబర్స్ గా హనుమకొండ కు చెందిన డాక్టర్ బి.పవన్ కుమార్, డాక్టర్ ఎన్.రాంబాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ట్రెజరర్ డాక్టర్ పద్మజారావు, పూర్వపు అధ్యక్షుడు డాక్టర్ ఎస్వీ స్వామి, సీనియర్ ఐఐహెచ్ పీ నాయకులు, నూతన రాష్ట్ర కార్యవర్గం పాల్గొన్నారు. వరంగల్ కు రాష్ట్ర కార్యవర్గంలో ముగ్గురికి చోటు దక్కినందుకు ఐఐహెచ్ పీ, ఓహెచ్ఎంఏ హనుమకొండ గౌరవ అధ్యక్షుడు డా.సుధాకర్ రావు , అధ్యక్షుడు డా.భీమగాని లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షులు డా.కమల్ కిశోర్, డాక్టర్ కే రేవతి, జనరల్ సెక్రెటరీ డా.ఎన్ రాంబాబు, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ వీవీ రెడ్డి ట్రెజరర్ డా.బాసాని శ్రీకాంత్, ఈసీ మెంబర్ డాక్టర్ మాధవరావు, డాక్టర్ బి.మంజుల, డాక్టర్ గీతాలక్ష్మి, డాక్టర్ కీర్తి , డా.సాయికృష్ణ, సీనియర్ హోమియో డాక్టర్లు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని మాందారిపేట, కొప్పుల పెద్దకొడపాక, శాయంపేటలోని శ్రీ మచ్చకిస్వామి ఆలయ ప్రాంగణంలో నాగ దేవతకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో పాలు పోసి ఆరాధించారు. విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. శ్రావణమాసంలో మొదటి సోమవారం కావడంతో శివభక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు.



## ఎస్టీ గురుకుల కళాశాలలో అడ్మిషన్లకు ఆహ్వానం

**వరంగల్ వాయిస్, కాటారం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో గల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ అప్ గ్రేడ్ జూనియర్ కళాశాలలో 2023–24 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఎంపీసీలో 26, బైపీసీలో 21, ఫిజియోథెరపి కోర్సులో ఆరు సీట్లు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపాల్ వై లలితాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన గిరిజన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు ఈనెల 26 లోగా కళాశాలకు వచ్చి ప్రవేశాలను పొందాలని సూచించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండలంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నాయకులు వలభోజు వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కుమ్మరకుంట్ల మౌనేందర్, కిసాన్ మండల అధ్యక్షుడు సలుగు పూర్ణచందర్, మైనార్టీ నాయకులు ఎండీ మౌలానా, యూత్ నాయకులు. వర్రె అశోక్, జెల్ల మురలి, ఆకుల కొమురెల్లి, సట్ల యాకయ్య, ఆకుల నరసయ్య, బిట్ల రామయ్య, వరిపెల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ ధనశ్రీకి నంది అవార్డు

**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** ఆదర్శ కళానిలయం, త్యాగరాయ గాన సభ హైదరాబాద్ లో నిర్వహించిన నటరాజ నాట్యనీరాజనం లో ముల్కనూర్ ధనశ్రీ నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. హనుమకొండ మయూరి నాట్య కళాక్షేత్రం కుండే అరుణ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన రామారావు రాజు సంధ్యారాణిల కుమార్తె ధనశ్రీ కూచిపూడిలో తన ప్రతిభకు నంది అవార్డు ప్రశంసా పత్రం వరించింది. ఈ అవార్డు ఎంఎస్ శ్రీనివాస్ (హనుమాన్ చాలిస్ డివోషనల్ గాయకుడు) గురువు కుండే అరుణ రాజ్ కుమార్ చేతుల మీదు అందుకోవడం జరిగింది. ధనశ్రీ ప్రతిభను గుర్తించి ఈ అవార్డు రావడం చాలా సంతోషమని తెలిపారు. ఈ అవార్డు పట్ల తల్లిదండ్రులు ఎంతో అదృష్టవంతులని గురువు కుండే అరుణ రాజ్ కుమార్ తెలిపారు.



## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని నాలుగు రోజులపాటు జీపు యాత్ర చేశామని, ఆ యాత్రలో వచ్చిన సమస్యలు పరిష్కారం కోసం కలెక్టర్ ముట్టడి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి దమేర కిరణ్, జిల్లా కార్యదర్శి సాయి కుమార్, డివిజన్ కార్యదర్శి గుగు లోతు సూర్య ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శి సింహాద్రి పాల్గొని మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించేంత వరకు సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో పోలీసులు, విద్యార్థుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకురాలు మహేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు రాజేష్, వినయ్, నితిన్, వినోద్, ఉమ, సింధు , కావేరి , నరేందర్ విద్యార్థులు పాల్గొన్నారు.



# డీపీఎస్ వరంగల్‌కు పతకాల పంట

**వరంగల్ వాయిస్, పెద్ద పెండ్యాల్:** స్వర మహతి కళా పరిషత్ సంస్థ ప్రతీ ఏడాది ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే సృజనోత్సవ్ సాంస్కృతిక పోటీలలో డీపీఎస్ వరంగల్ విద్యార్థులు పతకాల పంట పండించారని పాఠశాల చైర్మన్ రవికిరణ్ రెడ్డి తెలియజేశారు. హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో డాక్టర్ ఆదిత్యకిరణ్, పద్మశ్రీ డాక్టర్ ఎల్ల వేంకటేశ్వరరావు అధ్యక్షతన సామాజికవేత్తలు ఈవీ శ్రీనివాస రావు, దైవజ్ఞ శర్మ, మిరియాల రాఘవరావు చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఇన్ స్ట్రు మెంట్స్ కీ బోర్డు సబ్ జూనియర్ విభాగంలో వెలిగేటి సూర్య నరసింహా రెడ్డి (మొదటి బహుమతి), ఫోక్ డాన్స్ సబ్ జూనియర్ విభాగంలో జీ. క్రితివేన్య (ద్వితీయ బహుమతి), కూచిపూడి ఆన్ లైన్ సబ్ జూనియర్ విభాగంలో మేదరబోయిన సనయకృతి (తృతీయ బహుమతి), కూచిపూడి ఆన్లైన్ జూనియర్ విభాగంలో గూడె స్నిగ్ధ సిరిమల్లి, బి.సుదీర్ రావు లు మొదటి బహుమతి, కూచిపూడి ఆన్ లైన్ సూపర్ జూనియర్ విభాగంలో కరుణగంటి ధ్రువిక మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు. కూచిపూడి ఆన్లైన్ యంగ్ టాలెంట్ హంట్ పేరిట




ప్రత్యేకంగా నిర్వహించిన పోటీలో చిన్నారి వెలిగాటి శ్రేయా రెడ్డి కూచిపూడి ఆన్ లైన్ యంగ్ టాలెంట్ అవార్డు గెలిచి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బహుమతులు పొందిన విజేతలను ప్రిన్సిపాల్ పిళ్ళై మంజుమోల్ శివశంకర్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం



**వరంగల్ వాయిస్, కాజీపేట :** వచ్చే ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నేత, ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డిని గెలిపించడమే ధ్యేయంగా మహిళలు ముందుకు వస్తున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 47వ డివిజన్‌లో డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మహిళలు సోమవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను పంచుతూ డోర్‌స్టిక్కర్లను అంటిస్తూ ముందుకు సాగారు. ప్రధానంగా మహిళల కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలను, త్వరలో నిర్వహించ బోయే ప్రియాంక గాంధీ మహిళా డిక్లరేషన్ గురించి, చేపట్టబోయే పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అర్చన, అనిత రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వరంగల్ పశ్చిమలో జంగా రాఘవరెడ్డిని గెలిపిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, మహిళలకు 50శాతం రిజర్వేషన్ కల్పించింది కూడా కాంగ్రెస్ పార్టీ అదేవిధంగా ఒక నాయకుడి గెలుపోటములు మహిళలతోనే సాధ్యమవుతుందని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు అర్చన, శాంత, మాధవి, ఉమా 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్, ఇమ్మడి బాబు, కాసర్ల నాగేష్, దొంగల కుమార్, బర్ల రాజ్ కుమార్, సత్యవరం మధుకర్, ఇమ్మడి నాగరాజు, సురేందర్, చిన్న, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నెరవేరిన దశాబ్దాల కల



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండల కేంద్రంలోని మునిగలవేడు గ్రామంలో దాదాపు రూ.2.07లక్షల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణ పనులను సోమవారం సర్పంచ్ నల్లాని నవీన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ రావు మాట్లాడుతూ దశాబ్దాలుగా పంతులు తండావాసులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేల సహకారంతో ఐటీడీఏ నిధుల నుంచి రూ.2.07లక్షల వ్యయంతో తారు రోడ్డును మంజూరు చేయించి తండావాసుల, గ్రామస్తుల దశాబ్దాల కొరికను నెరవేర్చడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల సరైన రహదారి లేక ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులకు గురవుతున్న తండా వాసులకు, పరిసర గ్రామ వ్యవసాయదారులకు ఈ రోడ్డు మార్గం ఎంతో ఉపయోగకరమన్నారు. దీనివల్ల మాకు కష్టాలు తొలుగుతాయని తండావాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు నల్లాని ప్రవీణ్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు సూర్యప్రకాష్, బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్ గౌడ్, గ్రామ కో ఆప్షన్ నెంబర్ కోమ్మనబోయిన ముఖేష్, తండా పెద్దమనిషి భూక్యా బంగ్యా నాయక్, చెక్రు, రమేష్, బోల్లేపెల్లి లింగయ్య, సందు యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## కుంకుమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో ప్రసిద్ధ శైవక్షేత్రమైన శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసోత్సవ మహారుద్రయాగ మహోత్సవములు అత్యంత వైభవంగా శైవాగమోక్తముగా ప్రముఖ శైవాగమ పండితుడు బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వమున నిర్వహించబడుచున్నాయి. సోమవారం నాగులపంచమి, మొదటి సోమవారం పురస్కరించుకొని ఉ 4గంటలకు సుప్రభాతసేవ, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, రుద్రయాగం, శ్రీవల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర షడార్చన, పుట్టలో పాలు సమర్పించుట నిర్వహించడము జరిగింది. నేడు వేలాదిమంది మహిళా భక్తులు పుట్టలో పాలు సమర్పించారు. భక్తులకు ప్రసాద వితరణ గందె సత్యానందం, యర్రం రాజు, కందుకూరి శ్రీధర్, పోచు సుజాతరాజు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి, భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

## 23న మండల సర్వసభ్య సమావేశం

**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రంలో ఈనెల 23 బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి సభ్యులు, సంబంధిత అధికారులు, గ్రామాల కార్యదర్శులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## జనసంద్రంగా నాగులమ్మ దేవాలయం



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరు గ్రామంలో హుస్నాబాద్ కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన పాముల మొగిలి భూమి దగ్గర సోమవారం రోజున నాగపంచమి పండుగ సందర్భంగా జనసంద్రంతో నాగులమ్మ దేవాలయంలో నాగుల పుట్టలో పాలు పోసి ఆరాధించారు. శ్రావణ మాసంలో మొదటి సోమవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## డోర్నకల్‌లో బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గా ప్రస్తుత ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ ను బరిలో ఉండబోతున్నారని బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ ప్రకటించారు. ఇప్పటికే 6సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి 5సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రెడ్యానాయక్ ను అభ్యర్థిగా డిక్లేర్ చేశారు. ఈ సందర్భంగా డోర్నకల్ నియోజకర్గంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సంబరాలు చేసుకున్నారు. డోర్నకల్, కురవి, మరిపెడ మండలాధ్యక్షులు నున్న రమణ, తోట లాలయ్య, సత్యనారాయణ రెడ్డి, మానుకోట మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, గ్రంధాలయ చైర్మన్ నవీన్ రావు, రైస్ మిల్లర్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు రవిచంద్ర, కురవి ఎంపీపీ పద్మరవి నాయక్, డోర్నకల్ ఎంపీపీ బాలు నాయక్, మరిపెడ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు సారధ్యంలో కార్యకర్తలు రోడ్లపై బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రభుత్వం తలపెట్టిన మధ్యాహ్న భోజన పథకంలో తాజా కూరగాయలతో రుచికరమైన వంటలతో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వంట కార్మికులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన చీరలను కార్పొరేటర్ మరుపల్ల రవి వారికి పంపిణీ చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో వంట కార్మికులకు గతంలో గౌరవ వేతనం కింద వెయ్యి రూపాయలు ఇచ్చేవారని, ప్రస్తుతం సీఎం కేసీఆర్ రూ.3000 ప్రకటించారని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుర్గం రవి, టీచర్లు శోభారాణి, అరుణ్, తరాల రాజమణి, వంట కార్మికులు ఉన్నారు.

## ఎమ్మెల్యే నన్నపునేనికి వీరతిలకం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోమారు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కు ఆయన సతీమణి నన్నపునేని వాణి వీర తిలకం దిద్ది మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

## బీఆర్ఎస్‌లో చేరికల పర్వం



**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గం బీజేపీ సీనియర్ నేత, కోకన్వీనర్, జిన్నా రామకృష్ణారెడ్డి గులాబీ కండువా కప్పుకున్నారు. వారికి శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలు అంతరించి పోతున్నాయనీ అన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ కంటికి రెప్పల కపాడుకుంటుందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ఏనాడు ప్రజా సంక్షేమం ఎరుగని కాంగ్రెస్, బీజేపీకి నాయకులు కరువయ్యారని, అభివృద్ధి నిరోధక పార్టీ బీజేపీకి కార్యకర్తలే లేరని ఎమ్మెల్యే విమర్శించారు. గ్రామాల్లో పర్యటించి తప్పుడు ప్రచారాలు చేస్తున్న మతతత్వ పార్టీ నాయకులను నిలదీయాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఏఏ సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయో ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ బాశాబోయిన పైడి, వార్డ్ మెంబర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రవీణ్ రెడ్డి, నీటి సంఘం బాశబోయిన సదానందం మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ షెడ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలి



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** గ్రామీణ అభివృద్ధి శాఖలో 2009 నుంచి 2017వరకు వాటర్ షెడ్ అసిస్టెంట్లుగా పని చేసిన తమను కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా లేదా ఇతర ఏ శాఖలోనైనా సర్దుబాటు చేసి తమను ఆదుకోవాలని వాటర్ షెడ్ అసిస్టెంట్ల యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జనగం లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009 నుంచి 2017 వరకు 9సంవత్సరాలు రూ.2000 జీతంతో వెట్టి చాకిరి చేయించి 2017తర్వాత టీఏ, పీఓలను ఉపాధి హామీలో విలీనం చేశారని, రాష్ట్ర వ్యాప్తంగా 1075మంది ఉన్న తమను కూడా ఏదైనా శాఖలో సర్దుబాటు చేసి మా కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా జాతీయ వృద్ధుల దినోత్సవం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రామన్నపేటలోని డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా పురస్కరించుకొని పిన్నవారి వీధికి చెందిన వదినపెల్లి విశాలాక్ష్మి(85), అదే వీధికి చెందిన గుండు కాశినాదం(82), ఎస్ వీఎన్ రోడ్డుకు చెందిన బి.రమణమ్మ(92) ముగ్గురు వృద్ధులను వారి స్వగృహాలకు వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్.ఏ రాజేంద్రప్రసాద్ తోపాటు ఆర్గనైజర్ శ్రవణ్, అశోక్, శ్రీనివాస్, విజయలక్ష్మి, లలిత, వృద్ధుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని కాశిబుగ్గ శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో శ్రావణం మాసం మొదటి సోమవారం మహాన్యాసం, రుద్రాభిషేకం, పూజతో పాటు 54 లీటర్ల పాలతో లింగార్చన అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, కర్రు ఓం ప్రకాష్, వలపదాసు గోపి, పంచాక్షరయ్య, పోశాలు, వెంకన్న, రవీందర్, శ్రీనివాస్, వేముల నాగరాజు, గుల్లపెల్లి శ్రీనివాస్, వేముల రమాదేవి, కూరపాటి రోజా, ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు గుండేటి నరేంద్ర కుమార్, గోనె జగదీశ్వర్, ఓరుగంటి కొమురయ్య, బోడకుంట్ల వైకుంఠం, ముచ్చర్ల ప్రభాకర్, జంగం రాజు, పాశి కంటి రమేష్, ఆలయ పూజారులు గుండేటి రజనీకాంత్, మోహన్, కళ్యాణ్, అమృత రావు, ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** వెంకటాపురం గ్రామ కేవులతండాలో ఉచితంగా నిర్వహిస్తున్న కంటి పరీక్షలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని వెంకటాపురం సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ కోరారు. మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు రోజురోజుకు వైద్య ఖర్చులు పెరుగుతున్న తరుణంలో ఉచిత కంటి శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఉప సర్పంచ్ ధారావత్ రవి, పుల్య నాయక్, రామచంద్రనాయక్, లక్పతి నాయక్, కేవులతండా, పెద్దలు, శరత్ లేజర్ నేత్ర వైద్యశాల డాక్టర్ అనూష, వంశీ, తండవాసులు పాల్గొన్నారు.

## కాశిబుగ్గలో..



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 20వ డివిజన్ కాశిబుగ్గ శివాలయ ప్రాంగణంలో దర్శన్ కంటి ఆసుపత్రి వారు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ మండల శ్రీరాములు డాక్టర్ ఈశ్వరయ్య తోట బాలరాజు కలిసి ప్రారంభించారు. అనంతరం వారు కూడా తమ కండ్లను పరీక్షించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు.

# పార్టీలో అవినీతికి తావులేదు

### ఎమ్మెల్యే రెడ్యానాయక్



**వరంగల్ వాయిస్, మరిపెడ:** బీఆర్ఎస్ పార్టీలో అవినీతికి తావు లేదని లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తానని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మరిపెడ పట్టణ కేంద్రంలో ఆడిటోరియంలో నియోజక వర్గంలోని 7 మండలాలకు చెందిన 300మంది బీసీ లబ్ధిదారులకు, 11మంది లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే రెడ్యానాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల కుల వృత్తులదారులను సీఎం కేసీఆర్ అదుకుంటున్నారని అన్నారు. చిన్నగూడూరు 20, దంతాల పల్లి 40, డోర్నకల్40, మున్సిపాలిటీ 20, కురవి 60, మరిపెడ 59, మున్సిపాలిటీ 21, నర్సింహులపేట 40 మంది మొత్తం 300 మంది లబ్ధిదారులకు బీసి బంధు చెక్కులను అందజేశారు. కుల వృత్తిని నమ్ముకొని ఆధారపడ్డ కులాలకు ఆర్థిక సాయం అందించి వారిని ప్రోత్సహించడమే ఈ పథకం లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావు, జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గ ఎంపీపీలు, జడ్పీటీసీలు అరుణా రాంబాబు, సుశీల యాదగిరి రెడ్డి, ఉమా మల్లారెడ్డి, ఎంపీపీ బాలు, శారదా రవీందర్, మున్సిపల్ లో చైర్మన్లు సింధూర రవి, తదితరులు పాల్గొన్నారు.

# మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, మడికొండ :** కాజీపేట పట్టణం మడికొండలో అతి ప్రాచీనమైన దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి, శ్రీ సీతా రామచంద్ర స్వామి క్షేత్రం మెట్టుగుట్టపై శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామివారికి శ్రావణమాసంలో మొదటి సోమవారం, నాగుల పంచమి సందర్భంగా లోక కళ్యానార్థమై ప్రజలు అందరూ కూడా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని శ్రీ స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించి భక్తులచే అభిషేకం చేశారు. తదుపరి శ్రీ సుబ్రమణ్య స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. రామాలయంలో శ్రీ స్వామి వారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించి, అభిషేకించారు. పుట్ట దగ్గర పూజలు చేసి, పుట్టలో పాలు పోశారు. సాయంత్రం స్వామి వారికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే.శేషు భారతి, చైర్మన్ దువ్వ నవీన్, అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ, పారుపల్లి సత్యనారాయణ శర్మ, ధర్మకర్తలు నార్లగిరి కుమారస్వామి, చింతకుంట్ల భూపాల్ రెడ్డి, బుర్ర సంధ్యారాణి, ఓర్సు రాజు, పెద్ది ప్రభాకర్, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆరోగ్య శ్రీ ట్రస్టు చైర్మన్‌గా సుధాకర్ రావు బాధ్యతల స్వీకరణ



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శ్రీ ట్రస్టు చైర్మన్ గా సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నెమరుగొమ్ముల సుధాకర్ రావుకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనత పాటు దేవరుప్పుల బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మండల నాయకుడు పల్లా సుందర రామ్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల అధికార ప్రతినిధి సుడిగాల హనుమంతు, మొలుగూరి రమేష్, సీతారాంపురం సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, జేరిపోతుల సాయిలు, ఎంపీటీసీ మమ్మద్ జాకీర్ హుస్సేన్, పీఏసీఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, నిర్మల సర్పంచి మల్లిపెద్ది శ్రీనివాసరెడ్డి, కుతాటి నరసింహులు, చంద్రమౌళి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పశ్చిమ నియోజకవర్గం 54వ డివిజన్‌కు చెందిన సుమారు 70మంది యువకులు కాంగ్రెస్ నేత, ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి సమక్షంలో చేరారు. దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే ధ్యేయంగా తాము చేరినట్లు తెలిపారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి రాఘవరెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రజావ్యతిరేక పాలన నచ్చక ప్రజలు కాంగ్రెస్‌లోకి వస్తున్నారని, కాంగ్రెస్‌తోనే న్యాయం జరుగుతుందన్న నమ్మకంతోనే రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తూ యువత ముందుకు వస్తోందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లను బొందపెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## కర్ర యాదవ రెడ్డికి డాక్టరేట్



**వరంగల్ వాయిస్, కాజీపేట :** మండలంలోని తరాలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ రైల్వే నాయకుడు కర్ర యాదవ రెడ్డికి రాజస్థాన్ లోని అల్వార్ సన్ రైజ్ యూనివర్సిటీ సోమవారం గోవాలో జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్ ప్రదానం చేసింది. కాజీపేట కేంద్రంగా రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని, కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని అన్ని వర్గాలను కలుపుకొని యాదవ రెడ్డి ఎన్నో ఉద్యమాలు చేసినందుకు గాను, అలాగే కార్మిక, సామాజిక ఉద్యమాలు చేస్తున్నందుకు గాను డాక్టరేట్ ప్రదానం చేశారు. యాదవ రెడ్డికి డాక్టరేట్ రావడంతో గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం జాతీయ నాయకుడు బొద్దున వెంకటేశ్వర్లు అభినందనలు తెలియజేశారు.

సోమవారం 21, ఆగస్టు 2023
www.warangalvoice.net

# డోర్నకల్‌లో గెలుపు నాదే

## ఎమ్మెల్యే రెడ్యానాయక్

**వరంగల్ వాయిస్, మరిపెడ :** డోర్నకల్ నియోజకవర్గ సీటు మనదే, గెలుపు మనదే.. అభివృద్ధి చేసింది నేనే, చేయ్యబోయేది నేనే నని డోర్నకల్ ఎమ్మెల్యే డియస్ రెడ్యానాయక్ అన్నారు. డోర్నకల్ నియోజకవర్గం నుంచి వరుసగా ఎనిమిదో సారి అసెంబ్లీ బరిలో రెడ్యానాయక్ దిగుతున్నారు. సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించడంతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లి లోడోర్నకల్ ఎమ్మెల్యే డీయస్ రెడ్యా నాయక్ నుమర్యాద పూర్వ కలిసి స్వీట్లు తినిపించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోమున్సిపాలిటీ చైర్మన్ సింధూర కుమారి, ఎంపీపీ అరుణ రాంబాబు, జడ్పీటీసీ శారద రవీందర్, మరిపెడ మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి, మాజీ



ఓడీసీఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, ప్రజా ప్రతినిధులు కుల సంఘాల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## మల్హర్‌లో సంబరాలు..



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా పుట్ట మధును సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం పట్ల మల్హర్ మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. అనంతరం మండలంలోని కొయ్యూరు ప్రధాన రహదారిపై బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. రానున్న ఎన్నికలలో పుట్ట మధు గెలుపుకు కృషి చేస్తామని ఈ సందర్బంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు కుంభం రాఘవరెడ్డి, గోనె శ్రీనివాస్ రావు, కోట రవి, తాజోద్దిన్, వాల యాదగిరి రావు, అయూబ్ ఖాన్, చెప్యాల రామ రావు, జాగరి హరీష్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లిలో..




**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** హుస్నాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్యెల్యే అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ బరిలో ఉండబోతున్నారని బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సంబరాలు చేసుకుంటున్నారు. ముఖ్య అతిథులుగా భీమదేవరపల్లి మండల ఎంపీపీ జక్కుల అనిత రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు శనిగరపు సదానందం సారధ్యంలో కార్యకర్తలు రోడ్లుపై బాణా సంచాకాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్, మండల కోఆప్సన్ మెంబర్ ఎండీ షర్ఫోద్దిన్ షా, సీనియర్ నాయకుడు మాడుగుల అశోక్, గుడికందుల రాజు, జక్కుల రాజు, వల్లెపు సుధాకర్, ఎదులాపురం మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో..



**వరంగల్ వాయిస్, పరకాల :** సీఎం, బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు పరకాల అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చల్లా ధర్మారెడ్డిని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, పరకాల బస్టాండ్ కూడలి దగ్గర స్వీట్లు పంచి, బాణసంచా పేలుస్తూ బీఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను నేతృత్వంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కాశిబుగ్గలో..



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో వరంగల్ తూర్పు నియోజకవర్గ టికెట్టు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కి కేటాయించిన సందర్భంగా కాశిబుగ్గ 19, 20వ డివిజన్ కార్పొరేటర్లు అధ్యక్షులు, నాయకులు భారీ ఎత్తున బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకొని బ్యాండ్ బాజాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలతా భాస్కర్, మాజీ కార్పొరేటర్ భయ్యా స్వామి, ఆర్టీఏ సభ్యులు గోరంట్ల మనోహర్, 20వ డివిజన్ అధ్యక్షుడు ఇగ్బాల్, 19వ డివిజన్ అధ్యక్షుడు ఈటల ఉమా మహేందర్, దుబ్బ శ్రీనివాస్, వేముల నాగరాజ్, నూకల రాణి, కంచ సంపత్, బీఆర్ఎస్ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో..



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** సీఎం కేసీఆర్ మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బానోత్ శంకర్ నాయక్ ను మూడో సారి ప్రకటించడంతె మహబూబాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే సతీమణి డా.సీతామహాలక్ష్మీ, మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబురాలు నిర్వహించారు.

## హనుమకొండలో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సీఎం కేసఆర్ రానున్న ఎన్నికల గాను ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ టికెట్టు ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ కు కేటాయించిన సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని క్యాంపు ఆఫీస్ ఎదుట కార్పొరేటర్లు, అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

## కాటారంలో..



**వరంగల్ వాయిస్, కాటారం :** కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మంథని నియోజకవర్గం సగం మండలాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో మంథని నియోజకవర్గం నుంచి పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పేరును కేసీఆర్ ప్రకటించారు. దాంతో ఆ పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లో భూపాలపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి టికెట్టు ప్రకటిస్తూ సీఎం బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రకటించారు. దాంతో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆనందోత్సాహల మధ్య కేక్ కట్ చేశారు. అలాగే డబ్బు చప్పుల్ల మధ్య, వీధుల వెంట ఊరేగింపు నిర్వహించారు.

## జిల్లా పంచాయతీ అధికారికి సన్మానం



**వరంగల్ వాయిస్, మల్హర్ :** ఉత్తమ అధికారిగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా పంచాయతీ అధికారి ఆశలతను మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండల పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్హల్ రావు, ఎంపీడీవో నరసింహమూర్తి, ఎంపీవో విక్రమ్, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## 'చైతన్య' విద్యార్థుల సామాజిక సేవ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కిషన్ పురలోని చైతన్య డీమ్డ్ విశ్వవిద్యాలయం ఎమ్మెస్సీ రెండో సంవత్సరం విద్యార్థులు సోమవారం వరంగల్ మామునూర్ సమీపంలోని న్యూ లైఫ్ అనాథ శరణాలయంలో నోటు పుస్తకాలు, వాటర్ బాటిళ్లను విద్యార్థులకు అందజేశారు. అనాథ పిల్లలతో చైతన్య విద్యార్థులు కలిసి భోజనం చేసి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు. చైతన్య విశ్వవిద్యాలయం డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎస్.కవిత, రసాయన శాస్త్రం విభాగం అధిపతి డాక్టర్ బి.శ్రీనివాస్, అధ్యాపకులు డాక్టర్ జె.భాస్కర్, అనాథాశ్రమం నిర్వాహకులు రజిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్‌ను కలిసిన ఎమ్మెల్యే గండ్ర దంపతులు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని కుందన్ బాగ్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదన చారిని భూపాలపల్లి శాసన సభ సభ్యుడు గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్, భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

# 25న గాండీవధారి



గత వారం చిన్న చిత్రాలు బాక్సాఫీస్ ముందుకు రాగా.. ఇప్పుడు ఈ నెల చివరి వారంలో మరికొన్ని విభిన్న చిత్రాలు ముందుకు వచ్చేందుకు రెడీ అయ్యాయి. ఓటీటీలోనూ పలు హిట్ చిత్రాలు స్ట్రీమింగ్‌కు సిద్ధమయ్యాయి. మెగా హీరో వరుణ్ తేజ్ ప్రవీణ్ సత్తారు కాంబోలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'గాండీవధారి అర్జున'. సాక్షి వైద్య హీరోయిన్. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాత. వరుణ్‌తేజ్ సెక్యురిటీ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. ఆగస్టు 25న ఈ సినిమా థియేటర్‌లలో రిలీజ్ కానుంది. ఘోస్ట్ లాంటి భారీ డిజాస్టర్ తర్వాత ప్రవీణ్ సత్తారు ఈ చిత్రంతో రాబోతున్నారు. ఈ చిత్రం అటు వరుణ్‌కు ఇటు ప్రవీణ్ సత్తారు ఎంతో కీలకం. కార్తికేయ, నేహా శెట్టి కలిసి క్లాక్స్ దర్శకత్వంలో నటించిన మూవీ 'బెదురు లంక 2012'. రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా ఆగస్టు 25న విడుదల కానుంది. ఆర్ ఎక్స్- 100 తర్వాత కార్తికేయ ఎన్నో చిత్రాలు చేశారు. కానీ ఒక్కటి ఆర్స్ 100 రేంజ్‌లో హిట్ అందుకోలేదు. ఈ సినిమాపైనే ఆయన ఆశలు పెట్టుకున్నారు. ఇంకా థియేటర్‌లో మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్- ఐశ్వర్య లక్ష్మి నటించిన 'కింగ్ ఆఫ్ కొత్త' ఆగస్ట్ 24న రిలీజ్ కానుంది. అభిలాష్ జోషిలీ దర్శకుడు. ఆగస్టు 25న విజయ్ రాజ్ కుమార్, నేహా పటాని జంటగా భరత్ మిత్ర తెరకెక్కించిన చిత్రం 'ఏం చేస్తున్నావ్' విడుదల కానుంది. చిన్న చిత్రంగా రిలీజై కన్నడలో ఘనవిజయం సాధించిన 'హాస్టల్ హుడుగారు బేకగిద్దరే'... తెలుగులో 'బాయ్స్ హాస్టల్' ఆగస్టు 26న విడుదలవుతోంది. ఓటీటీలో కూడా పలు చిత్రాలు,సిరీస్‌లు అలరించనున్నాయి.



## అర్జున్ రెండో కూతురు తెరంగేట్రం



యాక్షన్ కింగ్ అర్జున్ పెద్ద కుమార్తె ఐశ్వర్య ఇప్పటికే నటిగా తమిళ..కన్నడలో నాలుగైదు సినిమాలు చేసింది. టాలీవుడ్ లో కూడా ఆ మధ్య ఓ సినిమా లాంచే చేసారు. అందులో విశ్వక్ సేన్ హీరో. కానీ హీరోతో వివాదం కారణంగా అర్జున్ ఆ చిత్రాన్ని మధ్యలోనే ఆపేసారు. అయితే నటిగా మాత్రం సక్సెస్ కాలేదు. ఐశ్వర్య సినిమాలు చేసి నాలుగేళ్లు దాటింది . చివరిగా 2018లో మూడు సినిమాలు చేసింది. ఆ తర్వాత మళ్లీ కనిపించలేదు. ఇదే ఏడాది తెలుగు సినిమా లాంచ్ అవ్వడం..ఆగిపోవడం అన్ని నెల రోజుల్లోనే జరిగిపోయాయి. అయితే ఇంతలోనే ఐశ్వర్య వివాహం చేసుకుంటుందని వార్తలొచ్చాయి. సినిమాలకు గుడ్ బై చెప్పి దాంపత్య జీవితంలోకి అడుగు పెడుతుందని ప్రచారం సాగింది. ఇంతలోనే అర్జున్ రెండవ కుమార్తె అంజన కూడా తెరంగేట్రం చేస్తుందన్న వార్త టాలీవుడ్ లో మీడియాలో వైరల్ గా మారింది. ఇంతవరకూ వ్యాపారాల్లో బిజీగా ఉన్న అంజన సినిమాల్లోకి రావాలని నిర్ణయించుకుందిట. దీనిలో భాగంగానే స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ సినిమా ద్వారా అంజన పరిచయమవుతుందని ఓ వార్త చక్కర్లు కొడుతుంది. ప్రస్తుతం లోకేష్ తెరకెక్కిస్తోన్న 'లియో' పూర్తికాగానే తదుపరి సినిమా మొదల వుతుందని..ఆ సినిమా ద్వారా హీరోయిన్ గా లాంచ్ అవుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇదే నిజమైతే! అంజన లక్కీ బ్యూటీ అనే చెప్పాలి. లోకేష్ కి పాన్ ఇండియాలో గుర్తింపు ఉన్న దర్శకుడు. అతని సినిమాకి అన్ని భాషల్లో డిమాండ్ ఉంది. టాలీవుడ్ హీరోలే అతనితో సినిమాలు చేయడానికి రెడీగా ఉన్నారు. అయితే ఈ విషయాన్ని మేకర్స్ ధృవీకరించాల్సి ఉంది. ఐశ్వర్య విషయంలో లాంచింగ్ సింపుల్ గా జరిగిపోయింది. 'పట్టాతు యానై' అనే కోలీవుడ్ సినిమాతో ఐశ్వర్య ప్రవేశించింది. దులో విశాల్‌కి జోడీగా నటించింది. కానీ ఆ సినిమా సరైన ఫలితాలు సాధించలేదు.



## సినిమాలకు బ్రేక్

### సాయి ధరమ్ తేజ్ నిర్ణయం

సుప్రీం హీరో, మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ మంచి జోష్ లో ఉన్నాడు. ఆయనకు ఈ ఏడాది బాగా కలిసొచ్చిందనే చెప్పాలి. విరూపాక్ష సినిమాతో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్నాడు. చాలా కాలం తర్వాత అతనికి దక్కిన హిట్ ఇది. అతని కెరీర్ లోనే ఎక్కువ వసూళ్లు రాబట్టిన సినిమా కూడా ఇదే కావడం విశేషం. ఆ మూవీ తర్వాత వెంటనే తన మేనమామ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో కలిసి బ్రో మూవీలో నటించాడు. ఈ మూవీ కూడా మంచి టాక్ అందుకుంది. అయితే, ఈ జోష్ లో ఆయన మరెన్ని మంచి సినిమాలు తీస్తారా అని అభిమానులు ఎదురుచూస్తున్న సమయంలో ఊహించని షాక్ ఇచ్చాడు. సాయిధరమ్ తేజ్ సినిమాలకు కొంత కాలం బ్రేక్ ఇవ్వాలి అని అనుకుంటున్నాడట. ఆయన అలాంటి నిర్ణయం తీసుకోవడానికి కారణం లేకపోలేదు. కొంత కాలం క్రితం సాయి ధరమ్ తేజ్ ఘోర రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఆ ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. కోలుకొని మళ్లీ సినిమాలు చేయడానికి చాలా కాలమే పట్టింది. ఆయన కోలుకున్న తర్వాత తీసిన సినిమానే విరూపాక్ష. అయితే, ఆయనకు ఆ ప్రమాదం నాటి గాయాలు మళ్లీ ఇబ్బంది పెడుతున్నాయట. దీంతో, కొంత కాలం విశ్రాంతి తీసుకుంటే బాగుంటుందని ఆయన భావిస్తున్నారట. దీనిలో భాగంగానే కొంత కాలం సినిమాలకు బ్రేక్ ఇచ్చి, తన ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అనుకుంటున్నారట. దాదాపు ఆరు నెలల పాటు విశ్రాంతి తీసుకోవాలని ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. బ్రేక్ తర్వాతే ఆయన మరో కొత్త సినిమాకు సంతకం చేసే అవకాశం ఉంది. అయితే, ఈ వార్త నిజానికి తేజ్ ఫ్యాన్స్ కి నిరాశ కలిగించే విషయమనే చెప్పాలి. అయితే, సినిమాల కంటే ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యం కాబట్టి, ఫ్యాన్స్ అర్థం చేసుకునే అవకాశం ఉంది. మరి బ్రేక్ తర్వాత ఆయన ఎలాంటి సినిమాలతో అలరిస్తారో చూడాలి...



# ఘనంగా నాగుల పంచమి

## భక్తులతో పోటెత్తిన ఆలయాలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శ్రావణ సోమవారంతో నాగుల పంచమి కలిసి రావడంతో ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. మహిళా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. నాగుల పంచమి సందర్భంగా నర్సంపేట్ రోడ్ లోని శ్రీ కనకదుర్గ మాత దేవాలయ కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో ఆలయం ఆవరణలోని నాగేంద్ర స్వామి పుట్టలో మహిళలు పెద్ద ఎత్తున పాలు పోసి మొక్కులు సమర్పించుకున్నారు. స్వామి వారిని దర్శించుకునేందుకు మహిళా భక్తులు ఉదయంనుంచే బారులు తీరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సింగిరికొండ వెంకటేశ్వర్లు, సర్వర్యా సురేష్ కుమార్, కొంక వెంకటేశ్వర్లు, పప్పు వేణు, జంగం ప్రభాకర్, కొప్పుల ఉమా, గూడ శారద పాల్గొన్నారు.

**నాగమయ్య అలయంలో.**

నాగుల పంచమి సందర్భంగా 41వ డివిజన్ రంగశాయిపేటలోని నాగమయ్య ఆలయాన్ని ఉత్తర ప్రదేశ్ బరేలి కంటోన్మెంట్ శాసనసభ్యులు సంజీవ్ అగర్వాల్, బీజేపీ రాష్ట్ర నాయకుడు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావుతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, బీజేపీ నాయకులు గంట రవికుమార్, వన్నాల వెంకట్రమణ, పిట్టల కిరణ్, కందిమళ్ల మహేష్, వనిశెట్టి రోహిత్, మందా శ్రీనివాస్, పూదరి అజయ్, గోగికార్ అనిల్, కర్నె వాసుదేవ్, మంద క్రిష్ణ, మైదం సుదర్శన్, కోలిపాక జనార్ధన్ పాల్గొన్నారు.

# ఎంబీసీలకు సరైన గుర్తింపు

## రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** అత్యంత వెనుకబడిన వర్గాలు (ఎంబీసీ) సంచార కులాలు, జాతులకు ప్రత్యేక గుర్తింపును, ఆత్మగౌరవాన్ని పెంపొందించిన ఘనత ముఖ్య మంత్రి కేసీఆర్ కే దక్కుతుందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు అన్నారు. కిస్తీలతో సంబంధం లేకుండా ఆర్థిక చేయూత, ప్రవేశ పరీక్షలతో నిమిత్తం లేకుండా పూలే పాఠశాలల్లో ప్రవేశాలు, పలు ప్రత్యేక సంక్షేమ పథకాలతో జీవన భరోసాను, భద్రతను నింపిన ముఖ్య మంత్రి కేసీఆర్ కు ఈ వర్గాలు ఋణపడి ఉంటాయన్నారు. సోమవారం తెలంగాణ వీరభద్రీయ వీరముష్టి సంఘం 50 ఏళ్ళ స్వర్ణోత్సవ వేడుకలు రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు కాటేపల్లి వీరాస్వామి సభాధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా డాక్టర్ వకుళాభరణం, ఆత్మీయ అతిథులుగా ఎమ్మెల్యే ముఠా గోపాల్, వివిధ పక్షాలకు చెందిన నాయకులు పాల్గొని ప్రసంగించారు.

# ఇంటర్ గురుకులంలో ప్రవేశాలు..

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల వరంగల్ వెస్ట్ భీమారంలో 2023-24 విద్యా సంవత్సరానికిగాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీలో మిగిలిన సీట్లుకు అర్హులైన విద్యార్థినుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎ.హేమలత ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 31 చివరి గడువు అని వెల్లడించారు. గడువులోపు విద్యార్థినులు కళాశాలకు స్వయంగా వచ్చి అడ్మిషన్ తీసుకోవాలన్నారు.

# కుసుమ జగదీశ్‌కు ఘన నివాళులు



**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగు జిల్లా పార్టీ అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్గీయ కుసుమ జగదీష్ 47 వ జయంతిని బీఆర్ఎస్ పార్టీ మల్లంపల్లి ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో ములుగు మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, పోరిక గోవింద్ నాయక్, కార్యకర్తలు, సీనియర్ నాయకులు, కుటుంబ సభ్యులుతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్ కు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ములుగు జిల్లా ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షుడు చిదర సంతోష్, రాష్ట్ర నాయకులు బత్తుజూ ద్రోణాచారి, జిల్లా నాయకులు నారోజు హరినాద్, మొర్రి రాజు యాదవ్, ఎండి చోటే, వార్డ్ మెంబెర్ ఎంపెల్లి శంకర్, గోళ్లేన సారంగం, కందుగుల సాంబయ్య, నత్తి రమేష్, నాయకుల ప్రభాకర్, అల్లెపు ఓదెలమళ్ళు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

## బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజలనుంచి వివిధ సమస్యలపై వస్తున్న వినతులను త్వరితగతిన పరిష్కరించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించి కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్ని సమస్యల పరిష్కార్థం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.

ఆయా వినతులు నిర్దేశిత గడువులోగా పరిష్కరించి జవాబు దారిగా నిలవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ విభాగంలో 12, హెల్త్, సానిటేషన్ విభాగంలో నాలుగు, ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ)కు 11, టౌన్ ప్లానింగ్ విభాగానికి 32, ఉద్యానవన విభాగానికి రెండు మొత్తం 61 వినతులు అందాయి. అనంతరం అన్ని శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ ఇటీవల వరదల నేపథ్యంలో అధికారులందరు సమష్టిగా కృషి చేయడంపై అభినందిస్తూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా పారిశుధ్యం మరింత మెరుగ్గా జరిగేందుకు ప్రతిరోజు ఉప కమిషనర్ లు, సీఎం హెచ్ ఓ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. నగరంలో చేపడుతున్న నాలల విస్తరణ, అనధికార నిర్మాణాల తొలగింపు పనులలో వేగం పెంచి వారం రోజుల్లోగా పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులు ఆదేశించారు. ఇటీవల అనాథల సర్వే విజయవంతంగా పూర్తి చేశారని, గృహలక్ష్మి సర్వే కూడా త్వరగా పూర్తి చేయాలి అన్నారు. ప్రభుత్వం నుండి ఏ కార్యక్రమం వచ్చిన నిర్లక్ష్యాన్ని వీడి, అందరూ ఐక్యతతో సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్, ఆర్.ఎఫ్.ఓ.పాపయ్య, ఎస్.ఈ.కృష్ణారెడ్డి, సీఎం.హెచ్.ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న,సెక్రటరీ విజయ లక్ష్మి, బయాలజీస్ట్ మాధవ రెడ్డి, డీఎఫ్. ఓ. శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, కృష్ణ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో బీజేపీ జెండా ఎగురవేద్దాం..

## డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి

**వరంగల్ వాయిస్, గీసుకొండ :** పరకాలలో బీజేపీ జెండా ఎగురవేద్దామని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా సోమవారం వరంగల్ బీజేపీ జిల్లా కార్యాలయంలో గీసుకొండ మండల పరిధిలోని 15,16,17 డివిజన్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధార్వాడ్ లోని హుబ్లీ వెస్ట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అరవింద్ బెల్లడ హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం పథకాలతోపాటు ఈ రాష్ట్ర ప్రభుత్వ పథకాల వైఫల్యాలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, గుజ్జ సత్యనారాయణ రావు, కచం గురుపసాద్, మండల అధ్యక్షులు నిమ్మగడ్డ జాన్ విక్రమ్, డివిజన్ అధ్యక్షులు బిల్లా రమేష్, గోదాసి అశ్విన్ కుమార్, ఈదగాని నవీన్ కుమార్, నియోజికవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు గురిజల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్, జయంత్ లాల్, దేవునురి మేఘనధ్, భద్రయ్య, యువ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కైరిక రవికుమార్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరకట్ల ప్రవీణ్, ఎడకుల రాజిరెడ్డి, గడ్డమిది బాలరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.58.76కోట్ల ఆదాయం

## లాటరీ ద్వారం మద్యం షాపుల ఎంపిక

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జిల్లాలో నిర్వహించిన మద్యం టెండర్ల దరఖాస్తుల ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.58.76కోట్ల ఆదాయం సమకూరినట్లు కలెక్టర్ పి.ప్రావీణ్య ప్రకటించారు. ఉర్సు గుట్ట సమీపంలోని నాని గార్డెన్ లో సోమవారం మద్యం దుకాణాలను డ్రా పద్దతి ద్వారా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ 2023-2025 సంవత్సరానికి గాను జిల్లాలోని పరకాల, వర్ధన్నపేట, నర్సంపేట స్టేషన్లు పరిధిలో మొత్తం 63 దుకాణాలకు గాను 2,938 దరఖాస్తులు వచ్చాయని ప్రకటించారు. కలెక్టర్ ఆధ్వర్యంలో 63 షాపులకు లాటరీ పద్దతిలో ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు. ఈ ప్రక్రియ అంతా ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ ప్రకటించారు. డ్రా ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీస్, అగ్నిమాపక, వైద్య శాఖ అధికారులు ఎంతగానో తోడ్పాటు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి అంజన్ రావు, ఆర్.లక్ష్మ నాయక్, జిల్లా మద్యపాన నిషేధ, ఎక్సైజ్ అధికారి, అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# 'వీరగోని'కి రాష్ట్ర స్థాయి అవార్డ్



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ప్రపంచ ఫొటోగ్రఫీదినోత్సవం సందర్భంగా తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ వీరగోని హరీష్ రెండు అవార్డులు గెలుచుకున్నారు. ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో హరీష్ కు రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎస్సీ, గిరిజన, బీసీ, మైనారిటీ, వికలాంగుల శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ చేతుల మీదుగా ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డును అందుకున్నారు.

# బీజేపీ విజయానికి కృషి చేయాలి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని 28, 32, 33, 34 డివిజన్ల సమావేశము సోమవారం ఓ సిటీలో నిర్వహించారు. ఈ సమావేశానికి తూర్పు నియోజకవర్గ పరిశీలకులుగా విచ్చేసిన యూపీకి చెందిన బరెలి ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్ సంస్థాగత అంశలపై సుదీర్ఘంగా చర్చించి బూత్ స్థాయిలో పార్టీ బలోపేతంపై తగు సూచనలు చేశారు. కేంద్రంలో అనేక సర్వే సంస్థలు మోడి తిరిగి అధికారంలోకి వస్తారని చెప్తున్నాయన్నారు. అలాగే మీరు కష్టపడి పని చేస్తే తెలంగాణలో కుడా బీజేపీ ప్రభుత్వం వస్తుందన్నారు. తెలంగాణలో ముఖ్యంగా తుర్పు నియోజకవర్గంలో పార్టీకి సానుకుల వాతావరణం ఉందన్నారు. ప్రజలకు డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల ఉపయోగాలను వివరించి..బీజేపీ ని గెలిపించాలని కోరారు. ఈ సమావేశములో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ నాయుకులు అచ్చ విద్యాసాగర్, గంట రవి, వన్నాల వెంకటరమణ, తూర్పు నియోజకవర్గ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా, గోకె వెంకటేష్ ఉపాధ్యక్షలు కనుకుంట్ల రంజిత్, రత్న కిషోర్, కార్యదర్శి గడల కుమార్, బైరి శ్యామ్, ముంద్రాటి వెంకటేశ్వర్లు మంద శ్రీను, కదరి రవి డివిజన్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జి, బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాలుగోన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com



# మీ ఉజ్వల భవితకు మీరే నిర్దేశకులు



**ఏకాగ్రత, పట్టుదల ఉన్నతులుగా నిలుపుతుంది | రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి**

**చిట్ల ప్రమీల జీవన్ రాజ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్సెస్సీ టాపర్లకు అవార్డులు**

**వరంగల్ వాయిస్, నిజామాబాద్ :** *మీ ఉజ్వల భవితకు మీరే మార్గనిర్దేశకులని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి విద్యార్థులను ఉద్దేశించి ఉద్బోధించారు. అదృష్టంపై ఆధారపడకుండా ఏకాగ్రత, పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత అవకాశాలు ఆహ్వానం పలుకుతాయన్నారు. మనం పెరిగే వాతావరణం, ఆలోచనా తీరుపైనే మేధస్సు ఆధారపడి ఉంటుందన్నారు. సానుకూల దృక్పథంతో ప్రణాళికాబద్ధంగా శ్రమిస్తే విజయం తథ్యమన్నారు. ఆర్మూర్ పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో శనివారం చిట్ల ప్రమీల జీవన్ రాజ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'విద్యా స్ఫూర్తి'కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ప్రతి ఏటా ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఎస్సెస్సీ టాపర్లకు అవార్డులు ప్రదానం చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి తన తల్లిదండ్రుల పేరిట నెలకొల్పిన చిట్ల ప్రమీల జీవన్ రాజ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి యేడు మాదిరిగానే ఆనవాయితీని కొనసాగిస్తూ 'విద్యా స్ఫూర్తి'కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన ఆర్మూర్ పట్టణంలోని నాలుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేశారు. బంగారు, వెండి పతకాలను బహూకరించడంతోపాటు చిన్నారులకు ప్రోత్సాహకాలు అందజేశారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఆర్మూర్ ఆర్డీఓ వినోద్ కుమార్ తదితరులు పాల్గొని విద్యా స్ఫూర్తి కార్యక్రమానికి వన్నెలద్దారు.*

## స్ఫూర్తి నింపే ప్రసంగం..

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి విద్యార్థులను ఉన్నత లక్ష్యాల దిశగా పయనించేలా ప్రభావవంతమైన ప్రసంగంతో అందరిలోనూ స్ఫూర్తిని పెంపొందించారు. మనం పెరిగే వాతావరణం, ఆలోచనా తీరుపైనే మేధస్సు ఆధారపడి ఉంటుందని, సానుకూల దృక్పథంతో ప్రణాళికాబద్ధంగా శ్రమిస్తే విజయం తథ్యమని సూచించారు. ఇతరులను నిందించడం మానుకుని, మన ఎదుగుదలకు దోహదపడేలా ముందుకు సాగాలని హితవు పలికారు. సమాజానికి సరైన దశా, దిశా చూపే గురుతర బాధ్యత కలిగిన గురువులు విద్యార్థుల భవితవ్యాన్ని తీర్చిదిద్దేందుకు అంకిత భావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. బండరాయిని ఓ శిల్పి ఎలాగైతే దేవతామూర్తి విగ్రహంగా చెక్కి పూజలందుకునేలా చేస్తాడో, ఉపాధ్యాయులు కూడా అదే స్ఫూర్తితో పిల్లల్లో సామాజిక స్పృహ, సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తూ, చక్కటి విద్యా బోధన అందించడం ద్వారా వారి ఉన్నతికి దోహదపడి గురువు స్థానానికి సార్థకత చేకూరుతుందన్నారు. కౌమార దశ ఎంతో సున్నితమైందని, ఈ వయసులోని పిల్లలను సరైన దిశగా ప్రోత్సహిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో విద్య ఎంతో ప్రాముఖ్యమైనదని, విద్యతోనే సమాజంలో తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయని, మన విలువను పెంపొందించుకోగల్గుతామన్నారు.



## కన్నవారి కలలను నెరవేర్చాలి..

పేద కుటుంబాలకు చెందిన వారు సైతం తమ పిల్లలు ఉన్నత స్థానాల్లో ఉండాలని ఆశిస్తూ రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి చదివిస్తున్నారని, విద్యార్థులు వారి ఆశలను వమ్ము చేయకుండా కన్నవారి ఆశయాలను అనునిత్యం స్మరించుకుంటూ అంకితభావంతో చదవాలని సూచించిన సందర్భంగా కమిషనర్ పార్థసారథి ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. అవసరమైతే తమ తల్లిదండ్రుల ఫొటోను ముందర పెట్టుకుని లక్ష్యం దిశగా ముందుకు సాగాలని సూచించారు. చదువుకు అడ్డంకిగా మారే సెల్ ఫోన్, సినిమాలు, సీరియళ్లు వంటి వాటికి బానిసలుగా మారకుండా, ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని పక్కా ప్రణాళికతో కృషి చేయాలన్నారు. క్రమశిక్షణను అలవర్చుకుని, ఏ రోజు పాఠాన్ని ఆ రోజే పునఃశ్చరణ చేసుకోవాలని, వాయిదా వేసే జాడ్యాన్ని విడనాడాలని సూచించారు.

## కృత్రిమ మేధస్సుతో సవాళ్లు..

భారతదేశం 142 కోట్ల జనాభాతో చైనాను దాటేసి ప్రపంచంలోనే మొదటి స్థానానికి చేరుకుందని, యూరప్ దేశాలతో పోలిస్తే అత్యధిక యువ శక్తి మన దేశంలోనే ఉందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను ఉన్నత విద్య దిశగా ప్రోత్సహిస్తే వారి బంగారు భవితకు, దేశాభ్యున్నతికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. నానాటికీ అభివృద్ధి చెందుతున్న సాంకేతికతతో కృత్రిమ మేధస్సు సమాజానికి అనేక సవాళ్లు విసురుతోందని, దీనివల్ల రానున్న రోజుల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందన్నారు. దుబాయ్ వంటి దేశాల్లో ఏకంగా ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ కు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా ఉటంకించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు, యువత సైతం తమ సృజనాత్మక శక్తిని పెంపొందించుకుని నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని కమిషనర్ పార్థసారథి సూచించారు. అలాంటప్పుడే నిర్దిష్ట రంగాల్లో కొత్తగా సృష్టించబడుతున్న ఉద్యోగావకాశాలు అందుకోగల్గుతారని అన్నారు. పేదరికం, మారుమూల ప్రాంతం వంటి కారణాలను మనసులో పెట్టుకుని ఆత్మన్యూనతకు గురికాకూడదని, ప్రతిభ కలిగిన వారికి సమాజం నుండి తప్పక ప్రోత్సాహం లభిస్తుందని విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించే ప్రయత్నం చేశారు.

## పిన్న వయసులోనే ఐఏఎస్ సాధించిన రాజీవ్..



ప్రస్తుత జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును ఆదర్శంగా తీసుకుని చదువులో రాణించాలని పిలుపునిచ్చారు. విద్యార్జనలో మేటిగా నిలుస్తూ కలెక్టర్ రాజీవ్ హనుమంతు పిన్న వయస్సులోనే ఐఏఎస్ సాధించారని, తన ప్రతిభతో ఇప్పటివరకు ఏకంగా నాలుగు జిల్లాలకు కలెక్టర్ గా సేవలందించారన్నారు. ఒక ఐఏఎస్ అధికారికి నాలుగు జిల్లాలకు కలెక్టర్ గా పనిచేసే అవకాశం లభించడం చాలా అరుదు అయినప్పటికీ, ఆయన క్రమశిక్షణ, పరిపాలనా పటిమతో ఈ అవకాశం లభిస్తోందని కమిషనర్ అన్నారు. తాను ఎప్పటినుంచో కోరుకుంటున్న ఆంగ్లమాధ్యమ విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని, దీనివల్ల ప్రభుత్వ బడులలో చదువుతున్న విద్యార్థులకు సైతం ఉన్నత అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. అయితే ప్రస్తుత సామాజిక పరిస్థితులకు అనుగుణంగా పాఠ్యాంశాలలో మార్పులు రావాల్సిన ఆవశ్యకత ఉందని కమిషనర్ అభిప్రాయపడ్డారు.

## 2008 నుంచి విద్యా ప్రోత్సాహకాలు..

తన తల్లిదండ్రుల పేరిట నెలకొల్పిన చిట్ల ప్రమీల జీవన్ రాజ్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో 2008 నుంచి విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి వెల్లడించారు. ఇందులో భాగంగా విద్యార్థుల కెరీర్ కు, పోటీ పరీక్షలలో విజయానికి దోహదపడే విధంగా నిపుణులైన మల్లికార్జున్ చే హ్యాండ్ రైటింగ్ శిక్షణ ఇప్పిస్తున్నామని, పట్టాభిరామ్ చే వ్యక్తిత్వ వికాసం తరగతులు నిర్వహింపజేస్తున్నామని తెలిపారు. అలాగే ఉపాధ్యాయులకు నైపుణ్యాభివృద్ధి కోసం శిక్షణా తరగతులు ఏర్పాటు చేశామన్నారు.

## పుట్టిన ఊరును మరువరాదు :

రాజీవ్ గాంధీ హనుమంటు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులు కూడా ఉన్నత స్థానాలు అధిరోహించవచ్చు అనడానికి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి ఎదుగుదల చక్కటి నిదర్శనమన్నారు. ఉన్నతమైన రాజ్యాంగ పదవిలో కొనసాగుతూ, తాను పుట్టిపెరిగిన ప్రాంతం, చదువుకున్న బడిని మర్చిపోకుండా విద్యార్థులను ప్రోత్సహించేందుకు తల్లిదండ్రుల పేరిట ట్రస్టును నెలకొల్పి అవార్డులు అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఆర్మూర్ లోని నాలుగు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంతో అదృష్టవంతులని, వారికి కమిషనర్ పార్థసారథి రూపంలో తోడ్పాటు లభిస్తోందని అన్నారు. దీనిని విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదిగి విద్యాస్ఫూర్తి కార్యక్రమానికి సార్థకత చేకూర్చాలని సూచించారు. ప్రభుత్వ బడులలో ఆంగ్ల మాధ్యమాన్ని సైతం ప్రవేశపెట్టిన నేపథ్యంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సెస్సీలో టాపర్లుగా నిలిచిన ఆర్మూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలకు చెందిన శ్రీకృష్ణ, బి.లక్ష్మీ వివేక్, బాలికల పాఠశాలకు చెందిన బి.హరివర్ధిని, జి.సాహితీ, రాంమందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన జె.విఘ్నేష్, కె.రోహిత్, జనార్దన్ రాజశేఖర్, సైదాబాద్ ఉర్దూ మీడియం జడ్పీహెచ్ ఎస్ కు చెందిన షర్యా ఫిర్దోస్, రిముషా మాహిన్ లను అవార్డులతో సత్కరించి ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ పరీక్షల విభాగం సహాయ కమిషనర్ విజయభాస్కర్, ఎంఈఓ రాజ్ గంగారాం, ట్రస్టు కన్వీనర్ నర్సింలు, పాఠశాల హెచ్.ఎం కవిత తదితరులు పాల్గొన్నారు.









